# ఎమర్జెన్సీపై అమిత్ షా ఘాటు వ్యాఖ్యలు

>> అటువంటి భయానక సంఘటనలను పునరావృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు. పత్రికా స్వేచ్ఛ, న్యాయ వ్యవస్థ అణ చివేతకు గురయ్యాయి"సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ రాజ్యాం గంలోని ఆర్టికల్ 352 కింద ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ కాలంలో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయి. సుమారు 1.5 లక్షల మంది జైలు పాలయ్యారు. ప్రజాస్వామ్య యాత్ర ప్రారంభం - ఢిల్లీ నుండి దేశవ్యాప్తంగా 1977, మార్చి 21 వరకు ఇది కొనసాగింది. దీంతో నాటి పరిస్థితులను వ్యతిరేకిస్తూ.. కేంద్ర ప్రభుత్వం బుధవారం దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిం చనుంది. కేంద్రమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో ఢిల్లీ లో నేడు ప్రజాస్వామ్య యాత్రను ప్రారం భించనున్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సి న పాఠాల పై అవగా హన పెంచేం దుకు ఈ యాత్రను దేశవ్యాప్తంగా నిర్వహిం చనున్నట్లు కేంద్ర సాం స్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడిం చింది. ప్రభుత్వం నియంతగా మారినపుడు, దాన్ని తిరస్కరించే శక్తి ప్రజల చేతి లోనే ఉంటుంది. ఎమర్జెన్సీ నాటి పోరా టం దీన్ని స్పష్టం చేసింది.



# సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని హైకోర్టు తీర్పు

**తెలంగాణ** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి న నేపథ్యంలో హైకోర్టు కీలకంగా జోక్యం చేసుకుంది. గతంలో నుంచీ పెండింగ్‌లో ఉన్న స్థానిక ఎన్నికలపై విచారణ చేపట్టిన హైకోర్టు, తేలికపాటి వ్యాఖ్యలు కాకుండా నేరుగా గడువు విధించింది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం రాష్ట్ర రాజకీయాలలో కొత్త దారులు తెరిచింది. హైకోర్టు తీర్పు నేపథ్యం 2024 ఫిబ్రవరి 1న గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. కోర్టు ఆదేశాలతో రిజర్వేషన్లు, వార్డు డివిజన్ ప్రక్రియ మొదలు కానుంది. అయితే ప్రక్రియ పూర్తికి 25 రోజుల సమయం కావాలని ఇటీవల ప్రభుత్వం కోర్టుకు తెలుపగా, ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలని ఎన్నికల కమిషన్ కోరింది. ఈ వాదనలు విన్న హైకోర్టు సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని తీర్పునిచ్చింది. రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వ గందరగోళం రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తోంది. రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దన్న సుప్రీంకోర్టు నిబంధనతో మల్లగుల్లాలు మొదలయ్యాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్ రాకపోతే పార్టీ పరంగా రిజర్వేషన్లు చేయనున్నారు. 42 శాతం మంది బీసీలకు టికెట్లు ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మీనాక్షితో పాటు అధిష్టానంతో పలు దఫాలుగా చర్చలు కూడా జరిగాయి. రెండు, మూడు రోజుల్లో రిజర్వేషన్లపై విధానం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# సిట్ విచారణకు హాజరుకాని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**ఆంధ్రప్రదేశ్** రాజకీయాలను అతలాకుతలం చేస్తున్న మద్యం కుంభకోణం కేసు రోజురోజుకీ కొత్త మలుపులు తిరుగుతోంది. ఈ హైప్రొఫైల్ కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్లు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో మోహిత్ రెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం నుంచి విచారణకు హాజరయ్యేందుకు నోటీసులు జారీ అయ్యాయి. విచారణకు గైర్హాజరు: మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం ఈరోజు తమ ఎదుట హాజరు కావాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు అందజేశారు. అయితే, వ్యక్తిగత కారణాలతో ఆయన ఈరోజు విచారణకు రాలేదని సమాచారం. విచారణకు హాజరయ్యేందుకు తనకు మూడు రోజుల సమయం కావాలని మోహిత్ రెడ్డి సిట్ అధికారులను కోరినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఆ యన ఏ39వ నిందితుడిగా ఉన్నారు. ముందస్తు బెయిల్ పిటిషన్: ఈ కేసులో ఏ39వ నిందితుడిగా ఉన్న మోహిత్ రెడ్డి ఇప్పటికే విజయవాడ లోని ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టబోతుంది. ఇదే సమయంలో సిట్ అధికారులు మోహిత్ రెడ్డిపై పూర్తి సమాచారం సేకరించే ప్రయత్నాల్లో ఉన్నారు. తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరిస్థితి: ఈ మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు, ఆయన బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వెంకటేశ్ నాయుడును సిట్ అధికారులు ఇప్పటికే అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఈ కేసులో తండ్రీకొడుకుల పాత్ర ఉందని సిట్ అధికారులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొం టూ కోర్టుకు నివేదిక సమర్పించారు. గత శుక్రవార మే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు.



# పవన్ ఫొటోలను మార్ఫింగ్ చేసిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**ఆంధ్రప్రదేశ్** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అభ్యంతరకరంగా ప్రచారం చేసిన ఘటన కలకలం రేపింది. పవన్‌ను కించపరిచేలా మార్ఫింగ్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జనసేన శ్రేణుల్లో ఆగ్రహావేశాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో జనసేన నాయకులు పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మార్ఫింగ్ చేసిన ఫొటోలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం - విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పవన్ పాల్గొన్న ఫొటోలను మార్ఫింగ్ చేసి, అభ్యంతరకరంగా సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేశారని ఆయన వివరించారు. ప్రచారంపై కేసు నమోదు, ముగ్గురు అరెస్ట్ దర్యాప్తులో మూడు ప్రాంతాలకు చెందిన ముగ్గురు నిందితులు అరెస్ట్ అయ్యారు. వారు అరెస్టయిన వారిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానానికి చెందిన కర్రి వెంకట సాయి వర్మ, మచిలీపట్నం మండలం వలందపాలెం గ్రామానికి చెందిన పాముల రామాంజనేయులు, హైదరాబాద్ లోని సరూర్‌నగర్ సింగరేణి కాలనీకి చెందిన షేక్ మహబూబ్ ఉన్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కూటమి ప్రభుత్వంపై రోజా తీవ్ర విమర్శలు

**ఆంధ్రప్రదేశ్** రాజకీయాలు కొత్త మలుపు తీసుకుంటున్న వేళ, మాజీ మంత్రి మరియు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రోజా కీలక వ్యాఖ్యలతో ప్రభుత్వాన్ని నిలదీసారు. మహిళల అక్రమ రవాణా, పవన్ కల్యాణ్ మౌనం, కూటమి హామీల విస్మరణ, మరియు జగన్ సభలపై ప్రభుత్వ కుట్ర అనే అంశాలపై ఆమె ఘాటుగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. మహిళల అక్రమ రవాణాపై పవన్ మౌనం - రోజా ప్రశ్నలు తాజాగా మహిళల అక్రమ రవాణా అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. మహి ళల అక్రమ రవాణా అంశాన్ని ప్రస్తావిస్తూ మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు మాట్లాడటం లేదు? ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా పవన్ కల్యాణ్. మరి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ లను తొక్కి పెట్టి నార తీయాలి కదా?"అని ఆయనను ఉద్దే శించి ప్రశ్నించారు. రాష్ట్రంలో మహి ళల అక్రమ రవాణా అంశంపై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటు న్నారని ఆమె సూటిగా ప్రశ్నించారు. తమ అధినేత జగన్ సభలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను అడ్డుకునేందుకే ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై సూపర్ సిక్స్ విమర్శ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్" హామీలను పూర్తిగా విస్మరించిందనిమండిపడ్డారు. పాలనను పక్కనపెట్టి దాడులు, అరాచకాలకు పాల్పడు తున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు" అని రోజా పేర్కొన్నారు. ఈవీఎంల ద్వారా గోల్‌మాల్ - ప్రజలు జగన్‌ను ఓడించలేదని ఆరో పణ ఎన్నికల ఫలితాలపై కూడా రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె మాట్లాడుతూ - ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు ఓడించలేదని, ఈవీఎంలలో జరిగిన గోల్‌మాల్ ద్వారానే ఆయన ఓట మిపాల య్యారని ఆమె ఆరోపించారు. శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలి. ఈవీఎంలతో గెలిచామన్న అహంకారం వారి మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని రోజా వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఉత్కంఠ, వైసీపీ అటాక్ మోడ్ వైఎస్ జగన్ నిర్వహించే సభలకు ప్రజలు పెద్దఎత్తున తరలిరాకుండా అడ్డుకోవాలనేది ప్రభుత్వ కుట్రలో భాగమేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందని రోజా అభిప్రాయపడ్డారు.



# రఘువంశీ హంతకులని పట్టించిన చిరిగిన రూ.10 నోటు

**రాజా రఘువంశీ హత్యకేసు** రోజురోజుకు మరింత మలుపులు తిరుగుతోంది. పెళ్లైన నెలలోపే భర్తను హత్య చేసి హవాలా వ్యవహారాల్లో కథ కేవలం ప్రేమ, ఘర్షణలకే పరిమితం కాదు అంతకుమించి క్రిమినల్ మైండ్ గేమ్ ఇది! చిరిగిన రూ.10 నోటుతో మారిన దర్యాప్తు దిశఇండోర్ నగరంలో దొరికిన ఓ చిరిగిన రూ.10 నోటు మేఘాలయ పోలీసుల దృష్టిని పూర్తిగా మళ్లించింది. ఇండోర్ చేరుకున్న షిల్లాంగ్ పోలీసు బృందం నిందితులకు వ్యతిరేకంగా ప్రతిరోజూ కొత్త ఆధారాలను సేకరిస్తోంది. ఇంతలో, రాజ్ కుష్వాహ్ వద్ద దొరికిన చిరిగిన రూ.10 నోటుపై షిల్లాంగ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రూ.10 సగం నోటును కనుగొన్న తర్వాత, హవాలా వ్యాపారానికి సంబంధించి పోలీసు దర్యాప్తు బృందాలు దానిపై దర్యాప్తు చేస్తున్నాయి. షిల్లాంగ్ పోలీస్ సిట్ సభ్యుడు ఎసిపి ఎస్ఎస్ సాంబా తన బృందంతో దర్యాప్తు కోసం ఇండోర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన సమాచారం వెల్లడించారు. నిందితుడు రాజ్ కుష్వాహ్‌ను షిల్లాంగ్‌లో విచారించినప్పుడు, అతని నుంచి సగం 10 రూపాయల నోటు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు ఆ దిశగా దర్యాప్తు జరుగుతోందని అన్నారు. హవాలా వ్యవహారం తెర లేపిన మిస్టరీ హవాలా వ్యవహారంలో నోట్లను అరవై అరవై భాగాలుగా కట్ చేసి పంపడం సాధారణం. లక్షల కోట్ల రూపాయల విలువైన అక్రమ లావాదేవీలు చిరిగిన నోట్ల ద్వారా జరుగుతాయి. సీరియల్ నంబర్ ఉన్న నోటులో సగం భాగాన్ని డబ్బు పంపిన వ్యక్తికి, మిగిలిన సగం హవాలా డబ్బు అందుకున్న వ్యక్తికి ఇస్తారు. ఆ భాగం ఎవరి దగ్గర ఉందో, వారికి డబ్బు అందజేస్తారు. రాజ్ కుష్వాహ్ వద్ద దొరికిన సగం నోటు కూడా దర్యాప్తు దిశను మార్చడానికి ఇదే కారణం. రాజ్ కుష్వాహ్, సోనమ్ రఘువంశీ తోపాటు అతనితో సంబంధం ఉన్న వ్యక్తు లు హవాలా వ్యాపారంలో పాల్గొని ఉండ వచ్చని పోలీసులు అను మాని స్తున్నారు. సంజ య్ వర్మ కాదు - అదే రాజ్ కుష్వాహ్ సోనమ్ ఫోన్ కాల్ రికార్డుల పరిశీలనలో మరో సంచలనం బయటప డింది. ఆమె ఫోన్‌లో సంజయ్ వర్మ పేరు తో సేవ్ చేసిన నంబర్ అసలు రాజ్ కుష్వాహ్‌దని వెల్లడైంది. పెళ్లికి ముందు 39 రోజుల వ్యవధిలో ఏకంగా 234 సార్లు కాల్ చేసిందని వెల్లడించారు. అంతేకాదు ప్రతిరోజూ నాలుగు నుంచి ఐదుసార్లు కనీసం 30 నుంచి 60 నిమిషాలు మాట్లాడు కునేవారని కాల్ రికార్డులు చూపించారు పోలీసులు. ఓ పథకం ప్రకారం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు సోనమ్.. రాజ్ నంబర్‌ను సంజయ్ వర్మ అని సేవ్ చేసుకుందన్నారు.



# జర్నలిస్ట్ కృష్ణంరాజు పై పోలీసుల ప్రశ్నల వర్షం

**అమరావతి** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జర్నలిస్టు కృష్ణంరాజు ను పోలీసులు కస్టడీ లోకి తీసుకున్నారు. కేసులో ఆధారాలు ఖరారు చేసేందుకు శుక్రవారం ఆయనను తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కి తరలించి మొదటి రోజు విచారణ జరిపారు.విచారణలో కృష్ణంరాజు బ్యాంకు ఖాతాల్లోకి వచ్చిన డబ్బుపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. మీ ఖాతాలోకి ఈ మొత్తాలు ఎవరు జమ చేశారు? ఎందుకు చేశారు? ఈ లావాదేవీల వెనుక ఉన్న నేపథ్యం ఏమిటి? అంటూ పోలీసులు వరుస ప్రశ్నలు సంధించారు.ఆయన ఆదాయ మార్గాల వివరాలు అడిగితే.. నాకు తెలియద్దు, గుర్తులేద్దు అనే సమాధానాలతో తప్పించుకునే ప్రయత్నం చేశారని సమాచారం. మొత్తం 40కు పైగా ప్రశ్నలు అడిగినా, ఆయన నుంచి స్పష్టమైన సమాధానాలు రాలేదని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. వ్యాఖ్యలకు వెనుక ప్రోద్బలం ఉందా? వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికి ఎవరైనా ప్రేరేపించారా? అన్న కోణంలోనూ పోలీసులు ఆరా తీశారు. ఆ వ్యాఖ్యల వెనుక మీకు ఏ ఆధారాలున్నాయి? అంటూ రుజువుల గురించి కూడా ప్రస్తావించారు. కానీ, కృష్ణంరాజు విచారణలో సహకరించడంలో వెనుకంజ వేసినట్లు తెలుస్తోంది.విచారణ సమయంలో కృష్ణంరాజు న్యాయవాది కూడా ఉన్నారు. శుక్రవారం రాత్రి వరకు సాగిన విచారణలో పోలీసులు పూర్తి స్థాయిలో వినియోగించారు. మరో రెండు రోజులు మంజూరైన నేపథ్యంలో ఈ రోజు, రేపు కూడా ఆయనను మరోసారి విచారించనున్నారు.

# సిట్ కస్టడీకి కాకాణి

**ఆంధ్రప్రదేశ్** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేరు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. గ్రావెల్ అక్రమ రవాణా కేసులో కీలక నిందితుడిగా పేర్కొన్న ఆయనను తాజాగా సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఇప్పటికే నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న కాకాణిని వైద్య పరీక్షల అనంతరం కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఆయనను సిట్ విచారించనుంది. రెండు రోజుల పాటు విచారణ ఈ రోజు (జూన్ 25) నుంచి రేపటివరకు రెండు రోజుల పాటు సిట్ అధికా రులు కాకాణిని విచారించనున్నారు. గ్రావెల్ అక్రమ రవాణాకు సంబంధించిన ఆధారాలు, కాంట్రాక్టులు, సంబంధిత వ్యక్తుల వివరాలు, అలాగే ఎలాంటి అధికార బద్నాముకు పాల్పడ్డారా అనే కోణాల్లో అధికారుల ప్రశ్నలు సాగనున్నాయి. కేసు విచారణలో కీలక మలుపుగా ఈ కస్టడీ మారే అవకాశం కనిపిస్తోంది. ఫోర్జరీ ఆరోపణలపై విచారణ ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏ2 నిందితుడిగా ఉన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులును లక్ష్యంగా చేసుకుని ఫోర్జరీ సంతకాలు చేసి వివిధ డాక్యుమెంట్లను తయారు చేసినట్లు కేసు నమోదు అయింది. ఇప్పటికే ఈ కేసులో పలు మలుపులు తిరుగుతున్న తరుణంలో, కాకాణి కస్టడీ విచారణతో మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అధికార దుర్వినియోగం, రాజకీయ ప్రయోజనాల కోసమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.



# తెలంగాణలో వచ్చే మూడు రోజులు వర్షాలు

**తెలంగాణలో** ప్రజలను వాతావరణ శాఖ ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. వాయువ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలతో, రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశముండడంతో,వచ్చే మూడు రోజుల పాటు తెలంగాణలో వర్షాల ప్రభా వం కనిపించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలు: వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం, ప్రత్యేకించి కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొంది. వీటిలో కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో పైన పేర్కొన్న ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో పైన పేర్కొన్న ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు, అధికారులు అప్ర మత్తంగా ఉండాలని సూచించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది.ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు: వాతావరణ శాఖ సూచించిన ప్రకారం, ప్రజలు తమ ప్రాంతీయ వాతావరణ సూచనలను గమనించాలి.

# మా నాన్న వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు: కవిత

**తెలంగాణలో** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలు తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై మాటల యుద్ధం కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె సవాల్ విసిరారు, ఆరు గ్యారెంటీలతో పాటు మహిళలకు చేసిన వాగ్దానాలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో, పెన్షన్ల పెంపుదల వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉద్యమం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేయడమే లక్ష్యంగా కవిత అడుగులు వేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ పోస్టుకార్డుల ఉద్యమంలో పాల్గొంటున్నారు. ఆరు గ్యారెంటీలు, మహిళల మోసంపై చర్చకు పట్టు గోదావరి జలాల అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంపై కవిత తీవ్రంగా స్పందించారు. యస్.. అసెంబ్లీలో కచ్చితంగా చర్చిద్దాం. అయితే, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసిన అంశాలపై కూడా చర్చ జరగాలి" అని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ దమ్ము ఏమిటో అసలైన కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని కవిత పరోక్షంగా చురకలు అంటించారు. ఈ విషయాన్ని విస్మరించి రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధాకరమని, ఆయన మరింత హుందాగా వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని, ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలు గాలిలో దీపాలుగా మారాయని కవిత దుయ్యబట్టారు. చంద్రబాబును రేవంత్ రెడ్డి పిలిచి హైదరాబాద్ బిర్యానీ తినిపించి, గోదావరి ఇచ్చారని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు చెప్పడం పరిపాటిగా మారిందని, 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం తలపెట్టరని కవిత స్పష్టం చేస్తూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు.



# భారతదేశ చరిత్రలో మలినం వేసిన రోజు : 1975 ఎమర్జెన్సీ

**గుజరాత్** భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరపురాని వివాదాస్పద ఘట్టమైన ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తవుతోంది. 1975 జూన్ 25వ తేదీ రాత్రి అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యా ప్తంగా పెను ప్రకంపనలు సృష్టించింది. అయితే, ఎమర్జెన్సీ విధింపునకు దారితీసిన పరిస్థితులు ఒక్కరోజులో ఏర్పడినవి కావు. కొన్ని నెలల పాటు దేశ రాజకీయాల్లో చోటుచేసుకున్న ఐదు ప్రధాన సంఘటనలు ఈ తీవ్ర నిర్ణయానికి కారణమ య్యాయి. ఆ కీలక పరిణామాలను ఓసారి పరిశీ లిద్దాం. గుజరాత్ ఆందోళనలు - విద్యార్థి ఉద్య మం నుంచి రాజకీయ భూకంపం 1973లో గుజరాత్‌లో హాస్టల్ ఫీజుల పెంపునకు వ్యతిరేకం గా విద్యార్థులు ప్రారంభించిన నిరసనలు రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతరూపం దాల్చాయి. అప్పటి ముఖ్య మంత్రి చిమన్ భాయ్ పటేల్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆయన్ను చిమన్ చోర్" (చిమన్ దొంగ) అంటూ ప్రజలు నినాదాలు చేశా రు. పరిస్థితి అదుపు తప్పడంతో 1974 ఫిబ్రవరి లో ఇందిరా గాంధీ ప్రభుత్వం చిమన్‌భాయ్ పటే ల్ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించింది. ఈ ఘటన కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకతకు బీజం వేసింది. బిహార్ జేపీ ఉద్యమం - సంపూర్ణ విప్లవానికి పిలుపు గుజరాత్ పరిణామాల స్ఫూర్తితో, బిహార్‌లోనూ ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించారు. గాంధేయవాది, ప్రముఖ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమంలో పాలుపంచుకోవడంతో దీనికి మరింత బలం చేకూరింది. ప్రస్తుతం బిహార్ లో కీలక నేతలు లాలూ ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్ వంటి వారు కూడా ఈ ఉద్యమం నుంచే వెలుగులోకి వచ్చారు.

# ఎస్‌బీఐలో ప్రొబేషనరీ ఆఫీస్ ఉద్యోగులకు నోటిఫికేషన్




**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2025లో ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశంలోనే అతిపెద్ద బ్యాంకింగ్ వ్యవస్థ కలిగిన యువతకు బ్యాంకింగ్ రంగంలో అద్భుతమైన కెరీర్ అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 541 శివీ పోస్టులను భర్తీ చేయనున్నారు. బ్యాంకింగ్ రంగంలో ప్రవేశించాలని ఆసక్తి ఉన్న డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ జూన్ 24వ తేదీ నుండి ప్రారంభమైంది**

కేటగిరీల వారీగా ఖాళీలు ఈ నోటిఫికేషన్ కింద వివిధ కేటగిరీల వారీగా ఖాళీలను విభజించారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, వీటిది, నిజూళీ, మరియు గేళి కేటగిరీలకు పోస్టులు కేటాయించారు. ఇది అభ్యర్థులకు తమ కేటగిరీలో పోటీపడే అవకాశాన్ని కల్పిస్తుంది. ఎస్సీ కేటగిరీ: 80 పోస్టులు ఎస్టీ కేటగిరీ: 73 పోస్టులు ఓబీసీ కేటగిరీ: 135 పోస్టులు ఈడబ్ల్యూఎస్ కేటగిరీ: 50 పోస్టులు యూఆర్ కేటగిరీ: 203 పోస్టులు అర్హతలు మరియు వయోపరిమితి ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు నిర్దిష్ట అర్హతలను కలిగి ఉండాలి. ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి మెడికల్, ఇంజినీరింగ్, దితి, కాస్ట్ అకౌంటెంట్ విభాగంలో డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు, అయితే సెప్టెంబర్ 30, 2025 లోగా వారి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. వయోపరిమితి విషయానికి వస్తే, ఏప్రిల్ 01, 2025 నాటికి అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపులు ఉంటాయి: ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు: 5 సంవత్సరాలు ఓబీసీ అభ్యర్థులు: 3 సంవత్సరాలు పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు: 10 నుండి 15 సంవత్సరాలు (కేటగిరీని బట్టి) ఈ వయోపరిమితి సడలింపులు అర్హులైన అభ్యర్థులకు మరింత అవకాశాన్ని అందిస్తాయి. దరఖాస్తు ప్రక్రియ మరియు ఎంపిక విధానం ఆసక్తి కలిగిన అభ్యర్థులు జులై 14, 2025 లోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కేటగిరీని బట్టి మారుతుంది: జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు: రూ. 750 ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు: దరఖాస్తు ఫీజు చెల్లించనవసరం లేదు. ఎంపిక ప్రక్రియ మొత్తం మూడు దశల్లో జరుగుతుంది. ఈ దశలు అభ్యర్థుల నైపుణ్యాలను మరియు సామర్థ్యాలను అంచనా వేయడానికి రూపొందించబడ్డాయి. ఫేజ్-I: ప్రిలిమినరీ పరీక్ష: ఇది మొదటి దశ, ఇందులో అభ్యర్థులు ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. ఫేజ్-II: మెయిన్ పరీక్ష: ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారు మెయిన్ పరీక్ష రాయాలి.: సైకోమెట్రిక్ పరీక్ష + గ్రూప్ డిస్కషన్ + ఇంటర్వ్యూ: చివరి దశలో అభ్యర్థులకు సైకోమెట్రిక్ పరీక్ష, గ్రూప్ డిస్కషన్, మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూ ఉంటాయి. ఈ దశలో అభ్యర్థుల వ్యక్తిత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్, మరియు బ్యాంకింగ్ రంగంలో వారి ఆసక్తిని పరిశీలిస్తారు. వేతనం మరియు ఇతర అలవెన్సులు ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతనం మరియు ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. ప్రారంభంలో, ఎంపికైన వారికి నెలకు రూ. 48,480 జీతం తోపాటు, అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు, డీఏ (డియర్‌నెస్ అలవెన్స్), హెచ్‌ఆర్‌ఏ (హౌస్ రెంట్ అలవెన్స్), సీసీఏ (సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్), పీఎఫ్ (ప్రావిడెంట్ ఫండ్), ఎన్‌పీఎఫ్ (నేషనల్ పెన్షన్ ఫండ్) వంటి ఇతర అలవెన్సులు కూడా ఉంటాయి. ఇది బ్యాంకింగ్ రంగంలో స్థిరమైన మరియు లాభదాయకమైన కెరీర్‌ను కోరుకునే వారికి గొప్ప అవకాశం. ఆసక్తి గల అభ్యర్థులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచించబడింది.

# ఆక్సియం4 మిషన్‌లో నింగిలోకి దూసుకెళ్లిన శుభాంశు శుక్లా





అనేక వాయిదాల తర్వాత, భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మరియు మరో ముగ్గురితో కూడిన ఆక్సియం4 మిషన్ చివరకు కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి ।శీగి మధ్యాహ్నం 12:01 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వైపు బయలుదేరింది. 28 గంటల ప్రయాణం తర్వాత, అంతరిక్ష నౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం తో డాక్ అవుతుందని భావిస్తున్నారు. వ్యోమగాములు దాదాపు 14 రోజులు గడపనున్నారు. డైరెక్టర్ పెగ్గీ విట్సన్ నాయకత్వంలో కొత్త ప్రయోగ స్థలం యొక్క ప్రకటన మంగళవారం ఉదయం వచ్చింది, గతంలో జూన్ 22న జరగాల్సిన మిషన్‌కు కేవలం ఒక రోజు ముందు. నాసా మాజీ వ్యోమగామి మరియు ఆక్సియమ్ స్పేస్‌లో మానవ అంతరిక్ష ప్రయాణ డైరెక్టర్ పెగ్గీ విట్సన్ ఈ వాణిజ్య మిషన్‌కు నాయకత్వం వహిస్తారు, ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ) వ్యోమగామి శుభాన్షు శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తారు. పోలాండ్‌కు చెందిన ఇద్దరు మిషన్ నిపుణులు ఇద్దరు మిషన్ నిపుణులు పోలాండ్‌కు చెందిన నిళీతి (యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ) ప్రాజెక్ట్ వ్యోమగామి స్లావోజ్ ఉజ్నాన్స్కీ౹విస్నివ్స్కీ౹ మరియు హంగేరీకి చెందిన (హంగేరియన్ నుండి కక్ష్య) వ్యోమగామి టిబోర్ కాపు. ఆక్సియమ్4 మిషన్ అనేకసార్లు ఆలస్యం అయింది, మొదట ప్రతికూల వాతావరణం కారణంగా, తరువాత స్పేస్‌ఎక్స్ యొక్క ఫాల్కన్9 రాకెట్‌లో లీక్‌లు కనుగొనబడిన కారణంగా మరియు తరువాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యొక్క రష్యన్ మాడ్యూల్‌పై లీక్‌ల కారణంగా. ఆక్సియమ్ మిషన్ 4 ప్రయోగం ఆర్బిటల్ లాబొరేటరీ యొక్క జ్వెజ్డా సర్వీస్ మాడ్యూల్ వెనుక (వెనుక) చాలా విభాగంలో బదిలీ సొరంగంలో ఇటీవల జరిగిన మరమ్మతు పనుల స్థితిని నాసా మరియు రోస్కోస్మోస్ అధికారులు చర్చించిన తర్వాత ఈ ప్రయోగ అవకాశం వచ్చిందని నాసా తెలిపింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో నాసా మరియు రోస్కోస్మోస్ మధ్య సహకారం మరియు సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఈ ప్రొఫెషనల్ పని సంబంధం ఏజెన్సీలు ఉమ్మడి సాంకేతిక విధానాన్ని చేరుకోవడానికి అనుమతించింది మరియు ఇప్పుడు ఆక్సియమ్ మిషన్ 4 ప్రయోగం మరియు డాకింగ్ కొనసాగుతుంది" అని నాసా తాత్కాలిక నిర్వాహకుడు జానెట్ పెట్రో అన్నారు. నాసా మరియు ఇస్రో మధ్య సహకారంలో భాగంగా, ఆక్సియమ్ మిషన్ 4 అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైలైట్ చేసిన మొదటి ఇస్రో వ్యోమగామిని స్టేషన్‌కు పంపే నిబద్ధతను నెరవేరుస్తుందని నాసా ప్రకటన తెలిపింది.

## చిరుతపులి దాడి.. ప్రాణాలతో పోరాడిన మిహిలాల్

ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలో ఇటుక బట్టి కార్మికులపై చిరుతపులి దాడి చేసింది. దీంతో కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. చిరుత పులికి చిక్కిన ఓ యువకుడు మాత్రం ప్రాణాలు కాపాడుకోవడానికి వీరోచిత పోరాటం చేశాడు. చిరుతను గాయపరిచి తప్పించుకున్నాడు. యువకుడి పోరాటానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అసాధారణ ధైర్యం ప్రదర్శించిన కార్మికుడు వివరాల్లోకి వెళితే.. లఖింపూర్ ఖేరి జిల్లా ధౌర్‌పూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని జుగ్నుపూర్ ప్రాంతంలో ఉన్న ఓ ఇటుక తయారీ కేంద్రంలో చిరుతపులి సంచరించింది. ఆ సమయంలో 35 ఏళ్ల మిహిలాల్ అనే కార్మికుడు అసాధారణ ధైర్యం ప్రదర్శించాడు. ప్రాణాలకు తెగించి చిరుతపులి తో హోరాహోరీగా పోరాడాడు. చిరుతను కిందపడేసి, దాని నోటిని గట్టిగా పట్టుకుని నిలువరించే ప్రయత్నం చేశాడు. గ్రామస్థుల సహాయంతో చిరుతపై కౌంటర్ అటాక్ మిహిలాల్ చిరుతతో తలపడడం గమనించిన తోటి కార్మికులు, సమీపంలోని గ్రామస్థులు వెంటనే స్పందించారు. ఇటుకలు, రాళ్లతో చిరుతపులిపై దాడి చేశారు. అందరి ప్రతిఘటనతో చిరుతపులి సమీపంలోని వ్యవసాయ పొలాల్లోకి పారిపోయింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. చిరుతపులికి మత్తుమందు ఇంజక్షన్ ఇచ్చి బంధించారు. అనంతరం చిరుతపులిని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. గాయాల పాలైన వారు – ఆసుపత్రికి తరలింపు చిరుతపులి దాడిలో మిహిలాల్‌తో పాటు మరికొందరు కార్మికులు గాయపడ్డారు.

# ఇది చారిత్రక విజయం - నెతన్యాహు

ఇరాన్‌తో జరిగిన 12 రోజుల తీవ్ర యుద్ధం తర్వాత ఇజ్రాయెల్ ఘన విజయం సాధించిందని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు



ప్రకటించారు. ఈ విజయం ఇజ్రాయెల్ చరిత్రలోనే నిలిపోయిందన్నారు , ప్రపంచానికి ప్రాతినిధ్యం వహించేలా ఉండనుందని ఆయన తెలిపారు. ఈ విజయాన్ని తరతరాలపాటు గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. దేశ భద్రత కోసం తీసుకున్న నిర్ణయాలు ఫలితాలు ఇస్తున్నాయని నెతన్యాహు వివరించారు. న్యూక్లియర్ ముప్పుని నివారించాం : నెతన్యాహు స్పష్టత ఇరాన్ నుంచి వస్తున్న న్యూక్లియర్ బాంబులు, 20 వేల బాలిస్టిక్ క్షిపణుల ముప్పును ఇజ్రాయెల్ విజయవంతంగా అరికట్టిందని నెతన్యాహు తెలిపారు. ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ను పూర్తిగా ధ్వంసం చేశాం. భవిష్యత్తులో దాన్ని తిరిగి ప్రారంభించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే, వారికి సరైన బుద్ధి చెబుతాం" అని ఆయన హెచ్చరించారు. దేశ రక్షణకు తీసుకున్న చర్యలు ఇప్పటివరకు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి యత్నాలు ఊహలోనూ చేయొద్దు ఈ విజయం ద్వారా శత్రు దేశాలకు స్పష్టమైన సంకేతం వెళ్లిందని నెతన్యాహు అన్నారు. ఇజ్రాయెల్‌ను అస్థిరం చేయాలన్న ప్రయత్నాలు భవిష్యత్‌లో విఫలమవుతాయి. ఎవరైనా మళ్లీ ఇలాంటి యుద్ధోన్మాద చర్యలకు పాల్పడాలనుకుంటే, ముందే తగిన అనుభవం పొందినట్లే అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు కూడా ఈపరిణామాలపై సానుకూలంగా స్పందిస్తున్నాయని తెలిపారు.

## ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలి - యూఎస్ ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతి కి నామినేట్ చేసినట్టు ఫాక్స్ న్యూస్ వెల్లడించింది. యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన బడ్డీ కార్టర్ ఈ నామినేషన్‌ను సమర్పించారని పేర్కొంది. మిడిల్ ఈస్ట్‌లో ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను చల్లబరిచేందుకు ట్రంప్ తీసుకున్న యత్నాలే ఈ నామినేషన్‌కు కారణంగా లేఖలో తెలిపారు. ఇజ్రాయెల్‌ఇరాన్ వివాద పరిష్కారానికి ట్రంప్ కృషి ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య జరిగిన దాడులు, ప్రతిదాడులు ప్రపంచానికి ఆందోళన కలిగించగా, ట్రంప్ జోక్యం వల్ల కాల్పుల విరమణకు దారితీసిందని పేర్కొంటున్నారు. ఈ పరిణామంలో ట్రంప్ ప్రపంచంలో శాంతిని నెలకొల్పేందుకు చేసిన కృషిని గుర్తించి ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పలువురు



అభిప్రాయపడుతున్నారు. అంతకుముందు పాకిస్తాన్‌తో సంబంధాల మెరుగుదల, అబ్రహం ఒప్పందాల క్రమంలోనూ ట్రంప్ పలు శాంతియుత చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. పోటీలో మరో 338 మంది ఉన్నా.. ట్రంప్ పేరు చర్చలోకి 2024 నోబెల్ శాంతి బహుమతి కోసం ప్రపంచవ్యాప్తంగా 338 మంది పేర్లు పరిశీలనలో ఉన్నాయని నోబెల్ కమిటీ ప్రకటించింది. అయితే ట్రంప్ పేరు ఓ ప్రముఖ నామినేషన్‌గా మారింది. ఈ క్రమంలో ఇప్పటికే యూఎస్ ప్రతినిధి డారెల్ ఇస్సా కూడా ట్రంప్‌కు మద్దతు తెలుపుతూ ఆయనను నామినేట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అవార్డు విషయంలో చివరి నిర్ణయం నోబెల్ కమిటీదే అయినా.. ట్రంప్ పేరు చర్చకు కేంద్ర బిందువుగా మారినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.


## ప్రేమ ముసుగులో పశుత్వం: కన్న తల్లినే హతమార్చిన కూతురు!

హైదరాబాద్ జీడిమెట్లలో 10వ తరగతి చదువుతున్న బాలిక తన తల్లిని అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. తల్లిని చున్నీతో గొంతునులిమి, సుత్తితో తలపై కొట్టి చంపిన కూతురు చర్యలవెనుక 8 నెలల సోషల్ మీడియా ప్రేమ కథ దాగి ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో మొదలైన పరిచయం.. ఇంట్లో హత్యతో ముగిసిన బంధం తల్లికి నచ్చని యువకుడితో ప్రేమ పేరుతో జతకట్టిన బాలిక.. అతడి సూచనల మేరకు తల్లిని అడ్డుగా చూస్తూ హత్యకు పాల్పడింది. ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి బాలికను ప్రలోభపెట్టిన యువకుడిపై ఇప్పటికే పోక్సో కేసు నమోదు కాగా, పోలీసులు చర్యలు తీసకపోవడం విషాదాంతానికి దారి తీసింది. పోలీసుల నిర్లక్ష్యమే అసలు కారణం అంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. నిందితుడిపై చర్యలు తీసుకుని ఉంటే ఈ హత్య జరగేదే కాదని వారు మండిపడుతున్నారు. కేవలం నోటీసు ఇచ్చి వదిలేయడం వల్లే ఈ సంఘటన జరిగింది అంటూ బాలానగర్ డీసీపీ, ఏసీపీ, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్‌లపై ఆరోపణలు చేశారు. సీపీ విచారణ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ హత్యపై సీపీ ప్రత్యేక విచారణ చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మృతురాలి కుటుంబం డిమాండ్ చేసింది. ప్రజల్లో న్యాయం పట్ల నమ్మకం నిలిపేందుకు పోలీస్ వ్యవస్థ పునర్నిర్మాణం అవసరం అని వారు స్పష్టం చేశారు. మంద కృష్ణ మాదిగ, వెన్నెల గద్దర్ పరామర్శ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ మృతురాలి



కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగింది అంటూ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఈ హత్యకు బాలానగర్ డీసీపీ, ఏసీపీ, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ పరోక్షంగా కారణమయ్యారని మండిపడుతున్నారు. వెంటనే ఈ ఘటనపై సీపీ విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అనంతరం ఈ ఘటనపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ స్పందించారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందులో భాగంగానే అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఈ హత్య జరిగిందని అన్నారు.

## మరణించిన సైనికాధికారులు, శాస్త్రవేత్తలకు ఈ నెల 28న టెహ్రాన్‌లో అంత్యక్రియలు



ఇజ్రాయెల్ తో జరిగిన 12 రోజుల యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన ప్రముఖ సైనికాధికారులు, శాస్త్రవేత్తలకు జూన్ 28న ఉదయం 8:00 గంటలకు (0430 బీలీగి) టెహ్రాన్‌లో అధికారికంగా ప్రభుత్వ స్థాయిలో అంత్యక్రియలు నిర్వహించనుందని ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల సంఖ్య వేలల్లో ఉంటుందని అంచనా. రివల్యూషనరీ గార్డ్స్ చీఫ్ హుస్సేన్ సలామీకి ప్రత్యేక గౌరవం యుద్ధ ప్రారంభ దశలోనే ఇజ్రాయెల్ దాడిలో హత్య చేయబడ్డ ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ చీఫ్ హుస్సేన్ సలామీ కు ఇప్పటికే గురువారం మధ్యంతర అంత్యక్రియలు నిర్వహించారని తెలిపింది. ఆయనకు అత్యున్నత గౌరవంతో వీడ్కోలు పలికారు. ఖమేనీకి నేరుగా సన్నిహితులైన వారు బలైపోయారు జూన్ 13న జరిగిన దాడుల్లో ఇజ్రాయెల్, ఇరాన్ అణు స్థావరాలతో పాటు సైనిక కేంద్రాలను టార్గెట్ చేసింది. ఈ దాడుల్లో ఖమేనీకి అత్యంత సన్నిహితంగా ఉన్న హుస్సేన్ సలామీతోపాటు పలువురు అగ్ర కమాండర్లు, శాస్త్రవేత్తలు మరణించారు. నివాస ప్రాంతాలు కూడా ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. భారీ పౌర నష్టం: 610 మృతులు, 4,700 మందికి పైగా గాయాలు టెహ్రాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 610 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, 4,700 మందికి పైగా గాయపడ్డారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో 28 మంది ఇజ్రాయెల్ పౌరుల మృతి ఇరాన్ దాడులకు ప్రతీకారం తీర్చేందుకు చేసిన ప్రక్షిప్త దాడుల్లో ఇజ్రాయెల్ వైపు 28 మంది మృతిచెందినట్లు అధికారికంగా ప్రకటించారు. ఇరాన్ మాత్రం ఇది తక్కువ పరస్పర నష్టం అని చెబుతూ, తాము ఇంకా పూర్తి స్థాయిలో ప్రతీకారం తీర్చలేదన్న సందేశాన్ని పంపుతోంది. యుద్ధం యొక్క మొదటి రోజున ఇజ్రాయెల్ చేత చంపబడిన రివల్యూషనరీ గార్డ్స్ చీఫ్ హుస్సేన్ సలామీని గురువారం మధ్య ఇరాన్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తారని ।శివితి కూడా నివేదించింది. జూన్ 13న ఇరాన్ అణు మరియు సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీకి దగ్గరగా ఉన్న సలామీతో సహా ఉన్నతాధికారులను చంపిన ఇజ్రాయెల్, పోరాటంలో నివాస ప్రాంతాలు కూడా దెబ్బతిన్నాయి, టెహ్రాన్‌లోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కనీసం 610 మంది పౌరులు మరణించారని మరియు 4,700 మందికి పైగా గాయపడ్డారని నివేదించింది.

# రూ. 15 వేలకు పైగా తగ్గిన బంగారం ధర

పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. రోజు రోజుకు బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ మధ్య ఆకాశాన్ని తాకిన పసిడి ధరలు వరుసగా తగ్గుముఖం పడుతూ వస్తున్నాయి. గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు రూ. 15,300కు తగ్గాయి. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ జరిగినట్లుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో బంగారం ధరలు నేల చూపులు చూశాయి. కాగా పెట్టుబడిదారులు ఇజ్రాయెల్‌ఇరాన్ వార్ వదిలేసి యూస్ డాలర్ మీద ఇప్పుడు దృష్టి సారించారు. దీంతో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. రానున్న కాలంలో ఈ ధరలు మరింతగా తగ్గే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అయతే ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య మళ్లీ వార్ మొదలయ్యే సూచనలు కనిపిస్తుండటంతో బంగారం ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పలువురు నిపుణులు చెబుతున్నారు. కయ్యానికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని దానికి గట్టిగా బుద్ధి చెబుతామని ఇజ్రాయెల్ హెచ్చరికలు పంపింది. దీనికి ఇరాన్ కూడా ధీటుగానే బదులిచ్చింది. ఇజ్రాయెల్ తమపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని, కయ్యానికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించింది. దీంతో పెట్టుబడిదారులు మళ్లీ బంగారం వైపు తమ దృష్టిని కేంద్రీకరిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇన్వెస్టర్లు బంగారం సురక్షితం అనే డిమాండ్ కు వస్తారని అంచనా వేస్తున్నారు. జూన్ 23 ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ తర్వాత బంగారంతో పాటు ముడిచమురు ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఇవి కూడా మళ్లీ ఉద్రిక్తతలు పెరిగితే ధరలు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి. హోర్ముజ్ జలసంధి మూసివేతపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం స్వచ్ఛమైన పెట్టుబడిగ్రేడ్ బంగారం అయిన 24 క్యారెట్ బంగారం ధర గ్రాముకు రూ.9,895 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ బంగారం గ్రాముకు రూ. 9,070 వద్ద ట్రేడ్ అవుతుండగా 18



క్యారెట్ బంగారం గ్రాముకు రూ. 7,421 వద్ద ట్రేడ్ అవుతోంది. బుధవారం బంగారం ధరలు జూన్ 25వ తేదీ బుధవారం బంగారం ధరలను మనం పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరూ.98,950 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,700 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,210 వద్ద ట్రేడ్ అవుతోంది. భవిష్యత్తులో బంగారం ధరలు తగ్గడం లేదా పెరగడం అనే దానిపై పశ్చిమాసియా ఉద్రిక్తతలు మీద ఆధారపడి ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో నేడు ధరలు హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,950 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.90,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,210 గా నమోదైంది. విజయవాడ విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,950 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.90,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,210 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,950 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.90,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,750 గా నమోదైంది. ఇతర నగరాలలో..ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,950 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.90,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,210 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,210 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,850 రూపాయలు పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,340 నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,750 రూపాయలు పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,250 నమోదైంది.

# భారత్ వ్యూహాత్మక మౌనం విలువ రూ. 57 వేల కోట్లు!

ఇజ్రాయెల్‌ఇరాన్ దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం కుదిరిన సంగతి విదితమే. ఈ ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే రెండు దేశాలు మళ్లీ కయ్యానికి కాలు దువ్వాయి. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని దానికి గట్టిగా బుద్ధి చెబుతామని ఇజ్రాయెల్ హెచ్చరికలు పంపింది. దీనికి ఇరాన్ కూడా ధీటుగానే బదులిచ్చింది. ఇజ్రాయెల్ తమపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని, కయ్యానికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించింది. అయితే ఈ వార్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండు దేశాల మధ్య సంధి కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. దౌత్యపరమైన వ్యూహంలో భాగంగానే భారత్ మౌనం అయితే భారత్ మాత్రం ఈ వార్ మీద మౌనంగా ఉంది. తాజాగా పశ్చిమాసియాలో ఘర్షణల పరిష్కారం దిశగా తమ వంతు కృషి చేసేందుకు సిద్ధమేనని భారత్ ప్రకటించింది. అయితే ఎక్కువగా మౌనాన్నే ఆశ్రయించింది భారత్.. మరి ఎందుకు మౌనంగా ఉందని ఆలోచిస్తే దౌత్యపరమైన వ్యూహంలో భాగంగానే భారత్ మౌనాన్ని ఆశ్రయించిందని చెప్పుకోవచ్చు. భారత్ రెండు దేశాలతో దౌత్య పరంగా మంచి సంబంధాలను కలిగి ఉంది. ఇప్పుడు ఏ దేశానికి సపోర్ట్ ఇచ్చినా ఇంకో దేశానికి దౌత్యపరంగా శత్రువు అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే మోదీ సర్కారు మౌనంగా ఉండటమే మేలని భావిస్తోంది. భారత్ ఈ రెండు దేశాల మధ్య వార్ విషయంలో కలుగజేసుకుంటే దాదాపు రూ. 57,488 కోట్ల వాణిజ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. భారతదేశానికి ఇంధన అవసరాలు భారత్ రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉంది. ఇరాన్ తో 1.68 బిలియన్ డాలర్ల వాణిజ్యం కలిగి ఉంది. ప్రస్తుతం భారతదేశానికి ఇంధన అవసరాలు చాలా ముఖ్యం. పైగా ఆగ్నేయ ఇరాన్‌లోని చాబహార్ పోర్టులో భారత్ భారీగా పెట్టుబడులు పెట్టింది. అలాగే భారత్ నుంచి ఇరాన్ బాస్మతి బియ్యాన్ని భారీ స్థాయిలో దిగుమతి చేసుకుంటోంది. అలాగే టీ సంబంధిత ఉత్పత్తులను కూడా దిగుమతి చేసుకుంటుంది. ఇప్పుడు భారత్ రెండు దేశాల మధ్య యుద్ధంలో తలదూర్చితే ఈ వాణిజ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఇజ్రాయెల్‌తో వాణిజ్య సంబంధాలు మరో దేశం ఇజ్రాయెల్ తో 1.68 బిలియన్ డాలర్ల వర్తకాన్ని భారత్ కొనసాగిస్తోంది. దీంతో పాటుగా ఇజ్రాయెల్‌భారత్ మధ్య రక్షణ సాంకేతిక రంగంలో సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ సంబంధాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అధునాతన రక్షణ పరికరాలు, సాంకేతికతను భారతదేశానికి ఇజ్రాయెల్ అందిస్తోంది. హోర్ముజ్ జలసంధి: ప్రపంచవ్యాప్తంగా చమురు వాణిజ్యానికి హోర్ముజ్ జలసంధి ప్రధానమైనది. భారత్ కూడా ఈ జలసంధి నుండి ఎక్కువ భాగం చమురును దిగుమతి చేసుకుంటోంది. భారత్ ఇజ్రాయెల్‌ఇరాన్ దేశాల మధ్య యుద్ధంలో కలుగజేసుకుంటే చమురు వాణిజ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమై పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. క్లుప్తంగా చెప్పాలంటూ పశ్చిమాసియా ఉద్రిక్తతల్లో భారత్ కలుగజేసుకుంటే అటు ఎగుమతులు, ఇటు దిగుమతులపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి భారత్ రెండు దేశాల్లో ఏ దేశానికి మద్దతు తెలిపే ఛాన్స్ ఉండదు.

# తెహ్రీక్‌ఎతాలిబన్ దాడుల్లో పాక్ సైనికులకు భారీ నష్టం

దక్షిణ వజీరిస్తాన్‌లో తెహ్రీక్‌ఎతాలిబన్ జరిపిన తీవ్రమైన దాడిలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన మేజర్ సయ్యద్ మోయిజ్ అబ్బాస్ షా మరణించారు. ఈ దాడిలో మొత్తం 15 మంది పాక్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడులపై పాక్ అధికారిక ప్రకటన ఇవ్వకపోయినా, కొంతమంది సైనికుల మరణాన్ని అంగీకరించారు. మేజర్ మోయిజ్ అబ్బాస్ – 2019లో వార్తల్లోకి 2019లో బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్ సమయంలో భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ అభినందన్ వర్ధమాన్‌ను పట్టుకొని హింసించిన మేజర్ మోయిజ్ అబ్బాస్ అప్పట్లో తెగ పాపులర్ అయ్యాడు. అతను అభినందన్‌ను బంధించి విచారణ చేశాం" అని ప్రకటించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సెర్చ్ ఆపరేషన్‌లో ఉన్న సమయంలో దాడి దక్షిణ వజీరిస్తాన్‌లోని సర్గోధా ప్రాంతంలో తెహ్రీక్‌ఎతాలిబన్ దాడి జరిపిన సమయంలో మేజర్ మోయిజ్ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాడు. అదే సమయంలో అతనిపై ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడిలో అతను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. అభినందన్ ఎఫెక్ట్? వ్యతిరేక శక్తుల లక్ష్యం భారతీయులు గ్రూప్ కెప్టెన్ అభినందన్‌పై పాక్ సైన్యం చూపిన అమానవీయతను మర్చిపోలేదు. ఇప్పుడు ఆ అమానవీయ చర్యలకు పాల్పడిన మేజర్ మోయిజ్ అబ్బాస్ హత్య అవడం నేపథ్యంగా కర్మ తిరిగి తన్నింది" అంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అధికారిక ధృవీకరణకై నిరీక్షణ ఇప్పటివరకు పాకిస్తాన్ ఆర్మీ ఈ



దాడులను అధికారికంగా ధృవీకరించలేదు. కానీ స్థానిక మీడియా వర్గాలు, ఉగ్రవాదుల గ్రూపుల వర్గాలు ఈ ఘటనకు సంబంధించి వివరాలను వెలికితీస్తున్నాయి. మోయిజ్ మృతి పాక్ సైన్యంలో కలకలం రేపినట్లు తెలుస్తోంది. దీంతో మేజర్ సయ్యద్ మోయిజ్ అబ్బాస్ పేరు వార్తల్లోకి వచ్చింది. తాలిబాన్ దాడి చేసినప్పుడు మేజర్ సయ్యద్ సర్గోధా ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్‌లో ఉన్నాడు. 2019లో భారత్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్ స్ట్రైయిక్ చేసింది. గ్రూప్ కెప్టెన్ అభినందన్ పాకిస్తానీ నీ 16ను కూల్చివేసాడు. ఆ సమయంలో అతని 21 కూలిపోయింది. దీంతో అతను పాకిస్తాన్‌లో పడి ఆ దేశ సైన్యానికి పట్టుబడ్డాడు. అతని యూనిట్ అభినందన్ బంధించాయని మేజర్ సయ్యద్ పేర్కొన్నారు.

## 2027లో మూడో అతిపెద్ద ఎకానమీగా భారత్ - పియూష్

కేంద్రమంత్రి పియూష్ గోయల్ తాజా ప్రకటన దేశ ఆర్థిక పురోగతిపై విశ్వాసం నూరుతోంది. మర్చెంట్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ నిర్వహించిన వెబినార్‌లో పాల్గొన్న ఆయన, భారత్ 2027 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం భారత్ 3.7 ట్రిలియన్ ఎకానమీగా ఉన్నప్పటికీ, మూడేళ్లలో 5 ట్రిలియన్ లక్ష్యాన్ని సాధించగల స్థితిలో ఉన్నామని తెలిపారు. వికసిత భారత్ కోసం సమిష్టి కృషి అవసరం ఈ లక్ష్య సాధన కోసం ప్రధాని మోదీ ప్రతిపాదించిన వికసిత భారత్ విజన్‌ను కేంద్రంగా తీసుకొని ప్రభుత్వం, పరిశ్రమలు, వ్యాపార వర్గాలు, ప్రజలు అందరూ కలిసి పనిచేయాలనేది గోయల్ అభిప్రాయం. 140 కోట్ల మంది భారతీయుల మద్దతుతో ఆర్థిక పురోగతిలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం సాధ్యమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మౌలిక వసతులు, ఉత్పత్తితీరులు, గ్లోబల్ మార్కెట్‌కి అనుగుణంగా విధానాలు రూపొందించడమే లక్ష్యమన్నారు. ఆర్థిక స్థిరత్వంతో పాటు సామాజిక అభివృద్ధి దిశగా పయనం పియూష్ గోయల్ ప్రకటన ప్రకారం, భారత్ కేవలం సంఖ్యల పరంగా కాకుండా నాణ్యమైన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. ఆర్థిక వృద్ధితో పాటు ఉద్యోగావకాశాలు, నవోద్యమాల స్థాపన, గతిశీల వ్యాపార వాతావరణం వంటి అంశాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు వివరించారు. సమర్థవంతమైన పాలన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణతో భారత్ త్వరితగతిన ఆర్థిక దిగ్గజంగా ఎదుగుతోందని చెప్పారు.

# రైతు భరోసా డబ్బుల కోసం కన్నతండ్రిపై దాడి చేసిన కుమారుడు

మెదక్ జిల్లాలోని హవేళీఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండాలో చోటు చేసుకున్న ఘటన ఒక్కసారి చూసిన వారికి షాక్‌కు గురిచేసింది. తండ్రిని సొంత కుమారుడే కిరాతకంగా దాడి చేయడం, అది కూడా చిన్నతనపు కోపం వల్ల జరుగడమన్నది గ్రామస్థుల మానసికాన్ని కలచివేసింది. రైతు భరోసా డబ్బులే వివాదానికి మూలం ఔరంగాబాద్ తండాకు చెందిన బానోత్ కిర్యా అనే వృద్ధ రైతు ఇటీవల ప్రభుత్వం నుంచి రైతు భరోసా పథకం కింద రూ.9,000 పొందాడు. ఈ విషయం తెలిసిన తర్వాత ఆయన చిన్న కుమారుడు సంతోష్ డబ్బులు కావాలని తండ్రిని అభ్యర్థించాడు. అయితే, ఆ డబ్బుల్లో రూ. 5 వేలు ఆసుపత్రి ఖర్చుల కోసం ఉపయోగించానని, మిగిలిన రూ. 4 వేలు తీసుకోవాలని కిర్యా కోరాడు. తండ్రి సమాధానంతో సంతోష్ ఆగ్రహంతో ఊగిపోయాడు. పాత కక్షలతో కలసి దాడికి తెగబడ్డాడు ఈ సంఘటనకు పూర్వం కూడా భూమిని తన పేరున రిజిస్టర్ చేయలేదన్న పాత కక్షను కూడా మనసులో పెట్టుకుని ఆగ్రహంతో ఊగిపోయిన అతడు ఇంట్లో ఉన్న కొడవలిని తీసుకుని తండ్రి మీద దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన నాలుకను బలంగా కోసేశాడు. ఆసుపత్రిలో చికిత్స, పోలీసుల చర్య ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కిర్యాను కుటుంబ సభ్యులు వెంటనే మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయన నాలుకకు కుట్లు వేసి చికిత్స అందించారు. ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడు సంతోష్‌ను అరెస్ట్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వార్త

చీమను చూసి క్రమశిక్షణ నేర్చుకో.. భూమిని చూసి ఓర్పును నేర్చుకో.. చెట్టును చూసి ఎదుగుదలను నేర్చుకో... ఉపాధ్యాయుని చూసి సుగుణాలు నేర్చుకో"

– సర్వేపల్లి రాధాకృష్ణన్

# నీరజ్ చోప్రా ఘనత నెలరోజుల్లోనే రెండు టైటిల్స్



భారత జావెలిన్ త్రోయర్ , ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా తన అసాధారణ ప్రతిభను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఓస్ట్రావా నగరంలో జూన్ 24న నిర్వహించిన ప్రతిష్ఠాత్మక గోల్డెన్ స్పైక్ 2025 అథ్లెటిక్స్ మీట్లో అతను 85.29 మీటర్ల అద్భుత త్రోతో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దీంతో మరో త్రో మిగిలి ఉండగానే నీరజ్ విజయం ఖాయమైంది. ఇది అతని ఇటీవల కాలంలో రెండో పెద్ద విజయం కావడం విశేషం.మూడు ప్రయత్నాల్లోనే విజయం ఖాయం ఈ పోటీలో మొత్తం ఆరు రౌండ్లు ఉండగా, నీరజ్ తొలి ప్రయత్నం ఫౌల్ కావడంతో రెండో ప్రయత్నంలో 83.45 మీటర్లు విసిరిన అతడు, మూడో ప్రయత్నంలో అద్భుతంగా పుంజుకుని 85.29 మీటర్లతో అందరికంటే ముందు నిలిచాడు. ఆ తర్వాత నాలుగో ప్రయత్నంలో 82.17 మీటర్లు, ఐదో ప్రయత్నంలో 81.01 మీటర్లు మాత్రమే నమోదు చేశాడు. తన ఆరో, చివరి ప్రయత్నాన్ని సరిగ్గా విసరలేకపోయానని భావించి ఉద్దేశపూర్వకంగానే ఫౌల్ చేశాడు.గత నెలలో డైమండ్ లీగ్ టైటిల్ కూడా ఇదే సీజన్‌లో, ఆయనకు ఇది మరో అగ్రశ్రేణి విజయం కావడం విశేషం. కొద్ది రోజుల క్రితమే పారిస్ డైమండ్ లీగ్ మీట్‌లో విజేతగా నిలిచిన నీరజ్, నెల రోజుల వ్యవధిలోనే రెండో టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.ఇతర విజేతలు ఈ పోటీలో దక్షిణాఫ్రికాకు చెందిన డౌవ్ స్మిత్ 84.12 మీటర్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకోగా, గ్రెనడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 83.63 మీటర్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం దక్కించుకున్నారు.

# బంతి మార్చండి అంపైర్ల నిర్ణయంపై గిల్, సిరాజ్ అసహనం



ఇంగ్లాండ్ తో జరిగిన తొలి టెస్టు ఐదో రోజు ఆటలో బంతి మార్పు అంశం భారత ఆటగాళ్లు మరియు ఫీల్డ్ అంపైర్ల మధ్య చర్చకు దారి తీసింది. మ్యాచ్ ఉదయం సెషన్‌లోనే ఈ ఘటన చోటు చేసుకుంది. భారత బౌలర్లు బంతి దెబ్బతిందని వాదించినా, అంపైర్లు ప్రారంభంలో మార్పుకు అంగీకరించకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తమైంది.14వ ఓవర్ నుంచే బంతి సమస్య మొదలు మ్యాచ్ ఐదో రోజు ఆటలో 14వ ఓవర్ వేస్తున్న సమయంలో, బంతి తన సహజమైన మెరుపును కోల్పోయిందని, సరిగ్గా స్వింగ్ కావడం లేదని మహమ్మద్ సిరాజ్ అంపైర్ల దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే బంతిని మార్చాలని కోరాడు. అంపైర్లు బంతిని తీసుకుని, దాని ఆకృతిని రింగుతో పరీక్షించారు. అయితే, బంతి మార్చాల్సినంతగా దెబ్బతినలేదని నిర్ధారించి, అదే బంతితో ఆటను కొనసాగించాలని సూచించారు. తిరిగి విజ్ఞప్తి చేసిన టీమిండియా సిరాజ్ తన తదుపరి ఓవర్‌లోనూ ఇదే విషయాన్ని మరోసారి వినిపించాడు. బంతి పరిస్థితి బౌలింగ్‌కు అనుకూలంగా లేదని, దానిని మార్చాలని మరోసారి అంపైర్‌ను కోరాడు. అంపైర్ మళ్లీ బంతిని పరిశీలించి, మార్పునకు అంగీకరించలేదు. ఈ పరిణామంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సిరాజ్‌తో పాటు సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్ కూడా అంపైర్ల నిర్ణయం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారు అంపైర్లతో తమ వాదనను వినిపించారు.స్టేడియంలో ఉద్రిక్తత 22వ ఓవర్ సమయంలో (శార్దూల్ ఠాకూర్ బౌలింగ్ చేస్తున్న సమయంలో) భారత ఆటగాళ్లు మళ్లీ బంతి మార్పు కోరారు. ఈసారి కూడా అంపైర్లు వారి అభ్యర్థనను తిరస్కరించారు. ఈ సమయంలో స్టేడియంలోని ఇంగ్లాండ్ జట్టు అభిమానులు భారత ఆటగాళ్లను ఉద్దేశించి ఎగతాళిగా అరవడం మొదలుపెట్టారు.చివరికి అంపైర్ల ఒప్పుకోలు అయితే, భారత ఆటగాళ్ల నిరంతర విజ్ఞప్తుల నేపథ్యంలో తర్వాతి ఓవర్ ఆరంభంలో అంపైర్లు ఎట్టకేలకు కొత్త బంతిని అందించారు. దీంతో కొనసాగుతున్న వివాదానికి తెర పడింది.

# రాజకీయాల్లోకి రావాలన్న ఆలోచన లేదన్న విజయ్ ఆంటోనీ



విజయ్ ఆంటోనీ రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. తన తాజా చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా బుధవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలను స్పష్టం చేశారు. తనకు రాజకీయాలపై అవగాహన లేదని, ప్రస్తుతానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని తెలిపారు. ఇదే ఇంటర్వ్యూలో సినీ పరిశ్రమలో డ్రగ్స్ వాడకంపై, నటుడు శ్రీకాంత్ అరెస్టుపైనా ఆయన స్పందించారు.విజయ్ ఆంటోనీ రాజకీయ రంగ ప్రవేశంపై స్పష్టత ప్రముఖ నటుడు విజయ్ ఆంటోనీ తన రాజకీయ రంగ ప్రవేశంపై జరుగుతున్న చర్చకు ముగింపు పలికారు. చాలా కాలంగా ఆయన రాజకీయాల్లోకి వస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో, బుధవారం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలపై స్పష్టతనిచ్చారు. నటీనటులు ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి రావాలన్న నియమమేమీ లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి అడుగుపెట్టినా, వారికి ప్రజల నుంచి పూర్తి మద్దతు లభించాలని, అప్పుడే వారు అధికారంలోకి రాగలరని ఆయన అన్నారు. తనకు రాజకీయాలపై అంతగా అవగాహన లేదని, కేవలం ఫేమ్ ఉంది కదా అని రాజకీయాల్లోకి ప్రవేశించలేమని విజయ్ ఆంటోనీ పేర్కొన్నారు.రాజకీయాల్లోకి రావాలంటే ముందుగా ప్రజల సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల ద్వారా విజయ్ ఆంటోనీ ప్రస్తుతానికి రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధంగా లేరని తేలిపోయింది. ఆయనకు ప్రస్తుతం సినిమా కెరీర్‌పైనే దృష్టి ఉందని స్పష్టమైంది. సినీ పరిశ్రమలో డ్రగ్స్ వాడకంపై విజయ్ ఆంటోనీ ఆందోళన ఇదే ఇంటర్వ్యూలో నటుడు శ్రీకాంత్ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట్ కావడంపై విజయ్ ఆంటోనీ స్పందించారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ వాడకం కొత్త విషయం కాదని, ఈ సమస్య చాలా కాలంగా ఉందని ఆయన ఆరోపించారు. ఎంతోమంది మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంత్‌కు సంబంధించిన కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని.

# తొలి టెస్టులో భారత్ ఘోర ఓటమి-ఇంగ్లాండ్



ఇంగ్లాండ్ పర్యటన లో తొలి టెస్టులో భారత్‌పై ఇంగ్లాండ్ జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత జట్టు నిర్దేశించిన 371 పరుగుల భారీ విజయలక్ష్యాన్ని ఇంగ్లాండ్ జట్టు కేవలం 82 ఓవర్లలో 5 వికెట్లు మాత్రమే కోల్పోయి సాధించడంలో విజయవంతమైంది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ 10 ఆధిక్యంలోకి వెళ్లింది. భారత బ్యాటర్లు ఇన్నింగ్స్‌ల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచినప్పటికీ, బౌలింగ్ విభాగం తలొగ్గడం మ్యాచ్‌ను కోల్పోవడానికి ప్రధాన కారణమైంది.ఇంగ్లాండ్ బ్యాటర్ల అద్భుత పోరాటం 371 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లాండ్‌కు ఓపెనర్లు జాక్ క్రాలీ (65) మరియు బెన్ డకెట్ (149) అద్భుతమైన ఆరంభం అందించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 188 పరుగులు జోడించి భారత బౌలర్లపై ఒత్తిడి తెచ్చారు. డకెట్ దూకుడుగా ఆడుతూ 21 ఫోర్లు, ఒక సిక్సర్‌తో మెరిశాడు. మధ్యలో కొన్ని వికెట్లు త్వరగా కోల్పోయినా, జో రూట్ (53 నాటౌట్) మరియు జామీ స్మిత్ (44 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టుకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ అనుభవజ్ఞతతో భారత్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంది.భారత్ బౌలింగ్ వైఫల్యమే ఓటమికి కారణం మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 471 పరుగులు చేయగా, ఇంగ్లాండ్ 465 పరుగులతో సమానంగా బదులిచ్చింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులకు పరిమితమవడంతో ఇంగ్లాండ్‌కు 371 పరుగుల లక్ష్యం వచ్చింది. భారత బౌలర్లు నిర్ణయాత్మక సమయాల్లో వికెట్లు తీయడంలో విఫలమవ్వడమే జట్టుకు ఓటమికి దారితీసింది. స్పిన్నర్ రవీంద్ర జడేజా మినహా ఇతరులు ప్రభావం చూపలేకపోయారు. ఈ ఓటమితో భారత్ పాఠాలు నేర్చుకొని తదుపరి టెస్టుల్లో గెలుపు వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# హార్దిక్ పాండ్యాతో డేటింగ్ వార్తలపై నటి ఈషా గుప్తా క్లారిటీ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా ఇటీవల ప్రముఖ యాంకర్ సిద్ధార్థ్ కన్నన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ముఖ్యమైన విషయాలు బయటపెట్టారు. ముఖ్యంగా భారత క్రికెట్ ఆటగాడు హార్దిక్ పాండ్యా తో తాను ప్రేమలో ఉన్నట్టుగా గతంలో వచ్చిన పుకార్లకు చెక్ పెట్టారు. గత కొంతకాలంగా వారి మధ్య ప్రేమ సంబంధం ఉందన్న వార్తలు సోషల్ మీడియా మరియు పత్రికలలో చక్కర్లు కొడుతుండగా, ఈషా వ్యాఖ్యలు ఇప్పుడు అందుకు సమాధానంగా నిలిచాయి. "మేము డేటింగ్ చెయ్యలేదు" – ఈషా స్పష్టం ఈషా మాట్లాడుతూ, హార్దిక్ పాండ్యాతో తనకున్న సంబంధం గురించి ఈషా మాట్లాడుతూ,అవును, కొంతకాలం మేమిద్దరం మాట్లాడుకున్నాం. కానీ మేం డేటింగ్ చేస్తున్నామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరుగుతుందేమో, జరగదేమో అన్న దశలో ఉండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం. ఒకట్రెండు సార్లు కలిశాం, అంతే. నేను చెప్పినట్లుగా, కొన్ని నెలల పాటు మాట్లాడుకున్నాం, ఆ తర్వాత అది ఆగిపోయింది" అని వివరించారు.అనుకూల పరిస్థితులు లేవు – కానీ గొడవలు కూడా లేవు నిజంగానే వారిద్దరి మధ్య సంబంధం ఏర్పడే అవకాశం ఉండిందా అని అడిగిన ప్రశ్నకు ఈషా సూటిగా సమాధానమిచ్చారు. బహుశా జరిగి ఉండేదేమో" అని చెబుతూనే, అనుకున్నంత వేగంగా విషయాలు ముందుకు సాగలేదని తెలిపారు. సమయం, అనుకూలత సరిగ్గా కుదరలేదని ఆమె పంచుకున్నారు. మా మధ్య ఎలాంటి గొడవలు లేవు, మనస్పర్థలు కూడా రాలేదు. అది జరగాలని రాసిపెట్టి లేదు అంతే" అని ఆమె ప్రశాంతంగా వెల్లడించారు.కాఫీ విత్ కరణ్ వివాదం తనపై ప్రభావం చూపలేదట హార్దిక్ పాండ్యా "కాఫీ విత్ కరణ్" టాక్ షోలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఈషా, హార్దిక్‌తో టచ్‌లో లేకపోవడం వల్ల ఆ వివాదం తనను పెద్దగా ప్రభావితం చేయలేదని స్పష్టం చేశారు. అయితే, 2019లో ఆ ఎపిసోడ్ ప్రసారమైనప్పుడు, అందులోని మహిళా వ్యతిరేక ధోరణిని బహిరంగంగా విమర్శించిన కొద్దిమంది సెలబ్రిటీలలో ఈషా గుప్తా కూడా ఒకరు కావడం గమనార్హం.ఈషా గుప్తా సినీ ప్రయాణం ఈషా గుప్తా చివరిసారిగా బాబీ డియోల్ ప్రధాన పాత్రలో వచ్చిన వెబ్ సిరీస్ ఏక్ బద్నామ్ ఆశ్రమ్ 3 పార్ట్ 2లో కనిపించారు. అలాగే వన్ డే: జస్టిస్ డెలివర్డ్ చిత్రంలో డీసీపీ లక్ష్మీ రాఠీ పాత్రలో నటించారు. ప్రస్తుతం ఆమె హేరా ఫేరీ 3 మూవీలో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# అమితాబ్ బచ్చన్‌ను డైరెక్ట్ చేయడం తన చిరకాల స్వప్నమని: విష్ణు



నటుడు మంచు విష్ణు తన ప్రతిష్ఠాత్మక చిత్రం కన్నప్ప విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో, ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వివిధ ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న ఆయన, తాజాగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. బాలీవుడ్ దిగ్గజ నటుడు, ఎప్పటికీ సజీవంగా ఉండే నట విశ్వరూపం అమితాబ్ బచ్చన్‌ను డైరెక్ట్ చేయడం తన చిరకాల స్వప్నమని ఆయన వెల్లడించారు. ఇది సినీ వర్గాలలో మరియు అభిమానులలో చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే మంచు విష్ణు ఒక నటుడిగానే కాకుండా, నిర్మాతగా కూడా తనదైన ముద్ర వేసుకున్నారు. భవిష్యత్తులో ఆయన దర్శకత్వ బాధ్యతలు చేపడితే, అమితాబ్ వంటి గొప్ప నటుడితో పనిచేయాలనే తన ఆకాంక్షను వ్యక్తం చేయడం ఆయన విజన్‌కు నిదర్శనం.మంచు విష్ణు కల: అమితాబ్ బచ్చన్ డైరెక్షన్ ఓ ఇంటర్వ్యూలో, మీరు భవిష్యత్తులో దర్శకత్వం వైపు అడుగులేస్తారా? అన్న ప్రశ్నకు మంచు విష్ణు ఎంతో ఆత్మవిశ్వాసంతో స్పందించారు ఒకవేళ నేను దర్శకత్వం చేపడితే, అమితాబ్ బచ్చన్ గారి సినిమాకు దర్శకత్వం వహించాలని కోరుకుంటున్నాను. అది నా కల. యావత్ భారత్ ఆయన నటనను ఎంతగానో ఇష్టపడుతుంది. ఆయన ఒక ఇన్‌స్పిరేషన్. గతేడాది విడుదలైన కల్కి చిత్రంలో అశ్వత్థామ పాత్రలో ఆయన నటన అద్భుతంగా ఉంది. ఆ పాత్ర నాకు చాలా బాగా నచ్చింది. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, డైలాగ్ డెలివరీ, మరియు పాత్రలో లీనమయ్యే విధానం నిజంగా అద్భుతం. అలాంటి గొప్ప నటుడిని డైరెక్ట్ చేయడం ప్రతి దర్శకుడి కలనే అవుతుంద్ఢి అని తన మనసులోని మాటను తెలియజేశారు. విష్ణు వ్యాఖ్యలు అమితాబ్ బచ్చన్ పట్ల ఆయనకు ఉన్న గౌరవాన్ని, ఆయన నటనపై ఉన్న అభిమానాన్ని స్పష్టం చేస్తాయి. ఒకవేళ ఇది నిజమైతే, ఈ కల నెరవేరితే, భారతీయ సినిమా చరిత్రలో అదొక సువర్ణ ఘట్టంగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు.కన్నప్ప విడుదలకు సిద్ధం మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన కన్నప్ప చిత్రం ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి, ముఖ్యంగా దాని బడ్జెట్ మరియు భారీ తారాగణం కారణంగా. ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు కూడా ఇటీవలే విజయవంతంగా పూర్తయ్యాయి. మొదట 195 నిమిషాల (3 గంటల 15 నిమిషాలు) నిడివితో రూపొందిన ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 12 కట్స్ సూచించింది. సెన్సార్ బోర్డు మార్పులు సూచించడం సాధారణమే, ఇది సినిమాలోని కొన్ని సన్నివేశాలను లేదా సంభాషణలను ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా మార్చడానికి తోడ్పడుతుంది. ఆ మార్పుల అనంతరం సినిమా రన్‌టైమ్ 182 నిమిషాలు (3 గంటల 2 నిమిషాలు)గా ఖరారైంది. అలాగే మూవీకి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది, అంటే పిల్లలు పెద్దల పర్యవేక్షణలో చూడదగిన సినిమా అని అర్థం.కన్నప్ప తారాగణం మరియు అంచనాలు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ భారీ బడ్జెట్ చిత్రం కన్నప్పపై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ చిత్రంలో మంచు విష్ణు తిన్నడు/కన్నప్ప పాత్రలో నటిస్తుండగా.. ఇతర ముఖ్య పాత్రల్లో భారతీయ సినిమాలోని దిగ్గజాలు కనిపించనున్నారు. వారిలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, కాజల్ అగర్వాల్, మోహన్‌బాబు వంటి ప్రముఖ నటులు ఉన్నారు. ఇంత భారీ తారాగణం ఉండటంతో, సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా విష్ణు కెరీర్‌లో ఒక మైలురాయి అవుతుందని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు. కన్నప్ప ఒక పౌరాణిక చిత్రం కావడంతో, గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, మరియు నటీనటుల నటన సినిమాకు కీలకం కానున్నాయి. ఈ సినిమా మంచు విష్ణుకు, అలాగే తెలుగు సినిమాకు గొప్ప విజయాన్ని చేకూర్చాలని ఆశిద్దాం.

## 28 నుంచి డిఇఇసెట్2025 రెండో విడత కౌన్సెలింగ్

27న మిగిలిన వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ జులై 5న సీట్ల కేటాయింపు..జులై 7లోపుగా కాలేజీల్లో చేరాలి డిఇఇసెట్ కన్వీనర్ జి రమేష్

హైదరాబాద్: రెండేళ్ల కోర్సు అయిన డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన డిఈఈసెట్2025 సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ఈ నెల 28 నుంచి ప్రారంభం కానుంది. మొదటి విడత కౌన్సెలింగ్లో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి కాని వారికి ఈ నెల 27న పూర్తి చేయనున్నట్టు డిఈఈ సెట్2025 కన్వీనర్ జి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడతలో భాగంగా ఈ నెల 28 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. మొదటి విడతలో సీట్లు రాని వారు, మొదటి విడతలో సీటు పొందినప్పటికీ స్లైడింగ్ పొందాలనుకునే వారు కూడా వెబ్ ఆప్షన్లను ఇవ్వాడానికి అవకాశంకల్పించినట్టు తెలిపారు.జులై 7లోపుగా కాలేజీల్లో చేరాలి జులై 1నవెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. వెబ్ ఆప్షన్లను ఇచ్చిన వారికి జులై 5న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు ఫీజు చెల్లించి జులై 7లోపల కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని రమేష్ ప్రకటనలో పేర్కొన్నారు. డిఈఈ సెట్లో 26,442 మంది అర్హత సాధించగా వారిలో మొదటి విడత కౌన్సెలింగ్లో భాగంగా 19,909 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్కు హాజరయ్యారు. వారిలో 19,169 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ డైట్ కాలేజీలు 10 ఉండగా.. ప్రైవేటు డైట్ కాలేజీలు 59 ఉనానయి. మొత్తం 69 కాలేజీల్లో 4350 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో మేనేజ్మెంట్ కోటా సీట్లు 600 ఉన్నాయి.

## నింగిలోకి కొడుకు.. ఏడ్చేసిన తల్లి


నాసా ఆధ్వర్యంలో చేపట్టిన స్పేస్‌ఎక్స్ యాక్సియం4 మిషన్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా విజయవంతమైంది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రయాణించిన ఈ మిషన్‌లో భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా కీలక సభ్యుడిగా ఉన్నారు. ఈ మిషన్‌కు సంబంధించిన లాంచ్ ముందుగా ఆరు సార్లు వాయిదా పడగా, ఎట్టకేలకు ఇది విజయవంతంగా నింగిలోకి ఎగిరింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 14 రోజులపాటు శాస్త్రీయ పరిశోధనలు చేయడం ఈ మిషన్ ముఖ్య ఉద్దేశ్యం.40 ఏళ్ల తర్వాత మరో భారతీయుడు అంతరిక్షంలోకి1984లో రాకేశ్ శర్మ తర్వాత తొలిసారిగా భారత్‌కు చెందిన మరో వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు సిద్ధమవడం ఎంతో గర్వకారణం. ఈ ఘట్టం 140 కోట్ల భారతీయుల గర్వాన్ని వ్యక్తపరుస్తోంది. ఫాల్కన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో శుభాంశుతో పాటు మరో ముగ్గురు అంతరిక్ష ప్రయాణికులు కలిసి బయల్దేరారు. ఈ విజయంతో భారత అంతరిక్ష ప్రస్థానం మరో కీలక మైలురాయిని దాటిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.భావోద్వేగానికి లోనైన తల్లి శుభాంశు అంతరిక్ష ప్రయాణానికి బయలుదేరిన వెంటనే, అతని తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. నింగిలోకి తన కొడుకు ప్రయాణించిన దృశ్యం చూసిన తల్లి కన్నీళ్లు పెట్టుకుంది. అతని స్వగ్రామంలో జైహింద్ నినాదాలతో, బ్యాండ్ వాయిద్యాలతో వేడుకలు జరిపారు. అంతరిక్ష కేంద్రం నుంచి తొలిసారి మాట్లాడిన శుభాంశు – ఇది కేవలం నా ప్రయాణం కాదు, ఇది భారత్ స్పేస్ ప్రయాణానికి నూతన దిక్సూచి.

# డార్క్ చాకొలెట్ ఆరోగ్యానికి ఎంతో మేలు !



చాకొలెట్లను చిన్నారుల నుంచి పెద్దల దాకా ప్రతి వయస్సులోని వారు ఇష్టపడతారు. అయితే ఎక్కువమంది తినే మిల్క్ చాకొలెట్లలో చక్కెర, ఫ్యాట్ అధికంగా ఉండటం వల్ల అవి ఆరోగ్యానికి హానికరమవుతాయి. కానీ డార్క్ చాకొలెట్ మాత్రం సరైన మోతాదులో తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.రక్త సరఫరా మెరుగు పడుతుంది డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.షుగర్ లెవల్స్ అంతగా పెరగవు డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# 24 గంటల్లో కేసు ఛేదించిన జీడిమెట్ల పోలీసులు



జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన అంజలి హత్య కేసును గడిచిన 24 గంటల్లో ఛేదించామని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ బుధవారం మీడియాకు తెలిపారు. షాపూర్‌నగర్‌లో జరిగిన ఈ దారుణ ఘటనపై పోలీసుల దర్యాప్తు వేగంగా జరిపి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.ప్రేమ వ్యవహారం.. తల్లిని అడొస్తుందన్న కోపం పదో తరగతి చదువుతోన్న బాలిక, డీజే ఆపరేటర్ శివ (19)తో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకుంది. తల్లిగా అంజలి పదే పదే మందలించడాన్ని తట్టుకోలేని బాలిక, ప్రియుడు శివ, అతడి మైనర్ తమ్ముడితో కలిసి ఈ హత్యకు కుట్ర పన్నింది. తల్లి ప్రేమను అడొస్తుందని భావించి" ఈ హత్యకు పాల్పడినట్లు నిందితురాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడించింది.19న ఇంటి నుంచి వెళ్లిన బాలికపై 20న కిడ్నాప్ కేసు 2025 జూన్ 19న బాలిక ఇంటి నుంచి వెళ్లిపోవడంతో అంజలి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలిక అదే రోజు రాత్రి ఇంటికి తిరిగొచ్చింది. అయితే తల్లి పూజలో ఉన్న సమయంలోనే 23న నిందితులు హత్యకు పాల్పడ్డారు. చున్నీతో గొంతు నులిమి, తలపై బలంగా కొట్టి అంజలిని హత్య చేశారు.హత్యా తంతు, ఆత్మహత్య డ్రామాగా మలచే ప్రయత్నం హత్య అనంతరం నిందితురాలు ఈ దుర్మార్గాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. అయితే పోలీసుల అనుమానంతో విచారణ లోతుగా కొనసాగించగా, బాలిక వాస్తవాలు ఒప్పుకుంది. దీంతో ముగ్గురు నిందితులపై 302 (హత్య) సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.డీసీపీ ప్రకటన: అనేక సాంకేతిక ఆధారాలతో కేసు ఛేదించాం డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ కేసులో నిందితుల మోసపూరిత ప్రయత్నాలను, మానసిక ఆటల్ని, సాంకేతిక ఆధారాల సాయంతో ఛేదించగలిగాం. ఇది మామూలు హత్య కాదు.. తల్లిని ప్రణయానికి అడ్డుగా భావించిన బాలిక ప్రణాళికాత్మకంగా చేసిన హత్య అని అన్నారు.సమాజానికి హెచ్చరిక ఈ ఘటన పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం, మైనర్ల మానసిక పరిపక్వత లోపం, తల్లిదండ్రులతో బంధాల్లో తలెత్తే విభేదాలు ఏ స్థాయికి తీసుకెళ్తాయో మళ్ళీ ఒకసారి తేటతెల్లం చేసింది. పోలీసులు, మానసిక నిపుణులు, మరియు సామాజిక సంస్థలు కలసి ఈ విషయాలను గంభీరంగా తీసుకుని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.